క్లుప్తంగా

భూమిపూజ



భూమిపూజ చేస్తున్న జెడ్పీటీసీ విజయ్‌కుమార్

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో నూతన బస్టాండ్ సమీపంలో దాతల సహకారంతో బస్టాండ్, సమీకృత మార్కెట్ కోసం శుక్రవారం మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో చల్మెడ గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి, చల్మెడ ఉప సర్పంచ్ రమేశ్, వివిధ గ్రామాల నాయకులు నాగరాజు, మైనోద్దిన్, విజయరాజు, పంజా మహేందర్, భూమాగౌడ్, నరేందర్, గరుగుల శ్రీనివాస్, దేశెట్టి లింగం, జీపీ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం ప్రజాప్రతినిధులు, నాయకులు శంకుస్థాపన నిర్వహించారు. గ్రామ పురోహితుడు కొలాచల రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. కార్యక్రమంలో పద్మానర్సింహారెడ్డి, కొల్చారం జెడ్పీటీసీ మేఘమాల సంతోశ్‌కుమార్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాఖయ్య, గ్రామ అధ్యక్షుడు బుజిరంపేట మల్లేశం, నర్సాపూర్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రమణారావు, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సతీశ్, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులున్నారు.

వైభవంగా ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని బూరుగడ్డలో శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ధ్వజస్తంభ, లింగమయ్య స్వామి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గ్రామ పురోహితులు గంటంబొట్ల మురళీశర్మ, ఉమాశంకరశర్మ ఆధ్వర్యంలో వేదపండితులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ, లింగమయ్యస్వామి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ, బలిప్రదానం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజమ్మ, ఉపసర్పంచ్ రేణుక, ఎంపీటీసీ శివ్వయ్య, సదాశివపల్లి సర్పంచ్ పాండ్ర శోభనర్సింగరావు, మాజీ సర్పంచ్ వీరయ్య, నాయకులు శ్రీనివాసరావుతో పాటు గ్రామస్తులు, భక్త భజన మండల సభ్యులు పాల్గొన్నారు.

నాసిరకంగా రోడ్డు విస్తరణ పనులు

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని సిద్దిపేట మార్గంలో రోడ్డు విస్తరణ పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయని బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ ఆరోపించారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. రోడ్డు, మురికికాల్వ నిర్మాణంలో కనీస నాణ్యత పాటించడం లేదని ఆరోపించారు. నాసిరకం నిర్మాణంతో ఏళ్ల పాటు మన్నికగా ఉండాల్సిన రోడ్డు, సైడ్ డ్రైయిన్ రెండు, మూడేళ్లలోనే శిథిలమయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని పనులు నాణ్యతగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఏకగ్రీవంగా విశ్వకర్మ సంఘం కమిటీ ఎన్నిక

నర్సాపూర్: పట్టణ విశ్వకర్మ మనుమయ సంఘం ఏకగ్రీవంగా ఎంపికైందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృపాచారి అన్నారు. సంఘం ఎన్నికలు శుక్రవారం జరిగాయని ఆయన చెప్పారు. పట్టణ సంఘం అధ్యక్షుడిగా వడ్ల నరేందర్‌చారి, ఉపాధ్యక్షుడిగా దయానంద్‌చారి, ప్రధాన కార్యదర్శిగా కాళిదాస్‌చారి, సహాయ కార్యదర్శిగా ప్రవీణ్‌చారి, కోశాధికారిగా ఆంజనేయులు, ప్రచార కార్యదర్శిగా దశరథ్‌చారి, ముఖ్య సలహాదారుడిగా నరేందర్‌చారి ఎంపికయ్యారని కృపాచారి తెలిపారు. సంఘం నాయకులు సదానంద్‌చారి, శ్రీరాములు, లింగంచారి, నాగరాజ్, సతీశ్, గోవింద్‌చారి, అంజయ్యచారి పాల్గొన్నారు.

త్రీవీలర్ అందజేత



స్కూటీని అందిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామానికి చెందిన దివ్యాంగుడైన ఎల్లంపేట నాగరాజుయాదవ్‌కు ప్రభుత్వం తరపున త్రీవీలర్ స్కూటీని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. వీరి వెంట తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు మల్లేశ్, భగవాన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తొలి దశలోనే సమస్యలు గుర్తించాలి



మాట్లాడుతున్న డాక్టర్ జగదీశ్

నర్సాపూర్: విద్యార్థుల్లో వచ్చే శారీరక మానసిక సమస్యలను తొలి దశలోనే గుర్తించాలని అపోలో డెవలప్‌మెంటల్ హెల్త్ సెంటర్ విభాగాధిపతి డాక్టర్ ఎ.జగదీశ్ చెప్పారు. శుక్రవారం స్థానిక జెడ్పీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పిల్లల్లో న్యూరోలాజికల్ సమస్యలు, నివారణ అంశంపై ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్ మాట్లాడుతూ... విద్యార్థులలో వచ్చే శారీరక, మానసిక సమస్యలు అభ్యాసనపై ప్రభావం చూపుతాయని చెప్పారు. ఆయా సమస్యలను తొలి దశలోనే గుర్తించడంతో దూరం చేయవచ్చని వివరించారు. ఏకాగ్రత లోపాలు, ప్రత్యేక అభ్యాసన లోపాలు, పక్క తడపడం, ఆందోళన తదితర సమస్యలు ఉన్న పిల్లలను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గుర్తించాలని హితవు పలికారు. తొలిరోజులు పిల్లల ఎదుగుదలలో అత్యంత కీలకమైనవన్నారు. జిల్లాలో నర్సాపూర్, వెల్దుర్తి, మాసాయిపేట, తూప్రాన్, మనోహరాబాద్, శివ్వంపేట మండలాల్లో విద్యా శాఖ అపోలో వైద్య వి/జ్ఞాన సంస్థ సంయుక్తంగా న్యూరోలాజికల్ సమస్యలపై ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ సూర్యప్రకాష్‌రావు చెప్పారు. విద్యార్థులలో సమస్య తీవ్రతరం కాకముందే గుర్తించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త సుధాకర్, సీఆర్పీలు నర్సింహచారి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

'వంద శాతం పన్ను వసూలు చేయాలి'



మాట్లాడుతున్న ఎంపీపీ హరికృష్ణ

శివ్వంపేట(నర్సాపూర్): ప్రతీ పంచాయతీ పరిధిలో 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన పనులు వేగవంతగా పూర్తి చేయాలని సూచించారు. క్రీడా ప్రాంగణాలు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. నర్సరీల్లో అన్ని రకాల మొక్కలు అందుబాటులో ఉండేటట్లు పెంచాలని సూచించారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. త్వరలోనే ఈజీఎస్ సామాజిక తనిఖీ ఉన్నందున పనులకు సంబంధించి రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ తిరుపతిరెడ్డి, ఏపీఓ అనీల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పంట పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..

నర్సాపూర్ రూరల్: మండలంలోని ఇబ్రహీంబాద్‌తో పాటు పలు గ్రామాల్లో ట్రాన్స్‌కో అధికారులు వరి పంటలను పరిశీలించారు. శుక్రవారం 'సాక్షి' దినపత్రికలో 'కరెంట్ కోతలతో ఎండుతున వరి పంటలు' అన్న శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఏఈ రాజ్‌కుమార్ ఇబ్రహీంబాద్‌తో పాటు పలు గ్రామాల్లో ఎండుతున్న వరి పంటలను పరిశీలించారు. బోరు బావుల్లో నీటి మట్టం తగ్గడంతో వరి పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు పూర్తి



మరమ్మతులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నర్సాపూర్: నర్సాపూర్‌లోని 9వ వార్డు పరిధిలోని పెద్దమ్మ కాలనీకి నీరు వెళ్లే పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించామని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ చెప్పారు. భగీరథ పథకం తాగునీరు సరిగా సరఫరా కావడం లేదని వార్డు కౌన్సిలర్ సునీతతో పాటు కాలనీ వాసులు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించినట్లు ఆయన తెలిపారు. కాలనీకి వెళ్లే మార్గంలో పైప్‌లైన్ తవ్వించి మరమ్మతులు చేసి, అందరికి నీరు సరిగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. భగీరథ నల్లాల కనెక్షన్ వద్ద బాల్స్‌ను తొలగించవద్దని ఆయన వినియోగదారులను కోరారు.

సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న ఏఈఓ రాజశేఖర్‌గౌడ్

కౌడిపల్లి(నర్సాపూర్): వరి పంటలో రైతులు కాండం తొలుచుపురుగును నివారించుకోవాలని ఏఈఓ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రాయిలాపూర్‌లో రైతులకు పంటలసాగు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి పంట పొట్ట దశలో కాండం తొలుచుపురుగు ఆశిస్తుందని, నివారణ కోసం ఎకరాకు ప్రోఫినోపాస్ 400మి.లీ లేదా కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు 200లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలని చెప్పారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి ఫిబ్రవరి 02, 2019 లోపు పట్టాదారు పాస్‌బుక్ ఉన్నవారు మాత్రమే అర్హులని తెలిపారు. భార్య భర్తలో ఒక్కరికే పథకం వర్తిస్తుందన్నారు. ఈకేవైసీ చేసుకోని రైతులు త్వరగా ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురుమ శేఖులు, గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ రాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి

రేగోడ్ సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ అనిత



మాట్లాడుతున్న సర్పంచ్ అనిత

రేగోడ్(మెదక్): గజ్వాడ గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ అనిత అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సరోజన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గజవాడ సర్పంచ్ అనిత మాట్లాడుతూ.. గజవాడ గ్రామంలో నీళ్లు సక్రమంగా రావడం లేదని అన్నారు. అదేవిధంగా మర్పల్లి సర్పంచ్ సిద్దారెడ్డి మాట్లాడుతూ.. తమ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సభా దృష్టికి తెచ్చారు. సర్వసభ్య సమావేశాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలను చర్చికుండా, మొక్కుబడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సీతా రావమ్మ, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీపీ సరోజన, వైస్ ఎంపీపీ వినీల, ఎంపీటీసీలు సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్



నర్సాపూర్ - సంగారెడ్డి మార్గంలో ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్

నర్సాపూర్: పట్టంలోని ఫంక్షన్ హాల్ వద్ద అడ్డగోలుగా పార్కింగ్ చేయడంతో రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా ట్రాఫిక్‌లో అంబులెన్స్ చిక్కుకుంది. శుక్రవారం నర్సాపూర్ - సంగారెడ్డి మార్గంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పెండ్లి వేడుక జరిగింది. పెండ్లికి వచ్చిన వారు తమ వాహనాలు రోడ్డుకు ఇరుపక్కల నిలిపారు. కొందరు రోడ్డుపైకి వచ్చేలా తమ వాహనాలు నిలుపడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్డుపై ఇరు వైపుల నుంచి ఎక్కువ సంఖ్యలో వాహనాలు రావడంతో ట్రాఫిక్ జామ్ అయింది. అదే సమయంలో సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వైపు నుంచి నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి వస్తున్న అంబులెన్స్ ట్రాఫిక్‌లో సుమారు 15 నిమిషాల పాటు ట్రాఫిక్‌లో చిక్కుకుంది.

నార్సింగిలో బీజేపీ విజయోత్సవాలు



నార్సింగిలో బీజేపీ శ్రేణుల సంబరాలు

రామాయంపేట(మెదక్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి ఏవీఎస్ రెడ్డి గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ నార్సింగి మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, నార్సింగి గ్రామ అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు మైలారం లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు హరిబాబా, ఇతర నాయకులు అంబటి శ్రీనివాస్, నరేశ్, నవీన్, శ్రీనివాస్, స్వామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట్(మెదక్): పెద్దశంకరంపేటలో పార్టీ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ మాట్లాడుతూ.. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ.. పాలనను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబాన్ని గద్దె దింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు మంగలి కృష్ణ బండల శ్రావణ్, బూగుడాల కృష్ణ, విశ్వనాథం సాయిలు సురేశ్, విజయ్ కుమార్, సంగమేశ్వర్, నార్సింగ్ కృష్ణ, దమ్ము సాయిలు, కుమార్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి గడువు పెంపు

తూప్రాన్: గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి ఈనెల ఈనెల 16 వరకు ఉన్న గడువును 20 వరకు పొడిగించినట్లు మండలంలోని దాతర్ పల్లి శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సద్గుణ మేరీ గ్రేస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల స్టడీ సర్టిఫికెట్లు, కులం, ఆదాయం, స్థానికం ధృవపత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో ఈనెల 20 లోగా మీ సేవ లేదా ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఆలయ శంకుస్థాపన పూజల్లో సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని బూరుగడ్డ, కౌడిపల్లిలోని ఆలయాల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. బూరుగడ్డ అభయ ఆంజనేయస్వామి ఆలయం, కౌడిపల్లిలో నూతనంగా నిర్మించే పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామాగౌడ్, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నాగ్సాన్‌పల్లి, సోమ్లపేట సర్పంచ్‌లు ఎల్లం, లక్ష్మణ్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లేశం, లక్ష్మణ్, బాలింగం తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా ఎల్లమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠ

మండలంలోని కంచన్‌పల్లిలో శీతలమాత సహిత రేణుకా ఎల్లమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన ఎస్ఆర్‌ఐ బాలకిషన్‌రావు ఆలయాన్ని నిర్మించారు. గ్రామ పురోహితులు మెట్టు రాములు శర్మ ఆధ్వర్యంలో యంత్ర, విగ్రహ ఉత్సవాల్లో మొదటి రోజు మహాగణపతి పూజ, స్వస్తివాచనం, విగ్రహాల ఊరేగింపు తదితర పూజకార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 450 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రితో పాటు ఫైర్ సెఫ్టీ వస్తువులను అడ్వాంట ఎంటర్‌ప్రైజేస్ పరిశ్రమ యజమాన్యం శుక్రవారం అందజేశారు. సర్పంచ్ మల్లేశ్, హెచ్‌ఎం సత్యం, పరిశ్రమ ప్రతినిధులు ఉన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌ను గాంధీ విగ్రహం వరకు జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం రూ.35 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన మండలాలు ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. త్వరలోనే మండల కేంద్రానికి ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మెదక్ నుంచి సిద్దిపేట వరకు రోడ్డు వెడల్పులో భాగంగా 765 డీజీ రోడ్డు నిర్మాణ పనులు చరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా రోడ్డుకు మధ్యలో డివైడర్‌తో పాటు బస్టాండ్ షెల్టర్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సిద్ధరాములు, గ్రామ సర్పంచ్ అనూష, ఎంపీటీసీ లహరి కిష్టారెడ్డి, ఉప సర్పంచ్ బాబు, సొసైటీ చైర్మన్లు అందే కొండల్‌రెడ్డి, బాపురెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, యూత్ అధ్యక్షుడు రాజు, బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, రంజిత్ గౌడ్, తిరుమల గౌడ్, వెంకటేశం, రాము, వెంకటస్వామిగౌడ్, అబ్దుల్ పాషా, చంద్రయ్య, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సేవా సంస్థ ద్వారా సామాజిక సేవలు



మాట్లాడుతున్న మైనంపల్లి రోహిత్

నర్సాపూర్: మైనంపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతామని సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ చెప్పారు. శుక్రవారం ఆయన నర్సాపూర్ వచ్చిన సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... తమ కుటుంబం 1997 నుంచి మైనంపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. శంకరంపేట మండలంలో తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి ఒక్కొక్కరికి రూ.25వేల వంతున వారి పేర జమ చేయాలని నిర్ణయించి పనులు చేపడుతున్నామన్నారు. తాజాగా జిల్లాలో మండలానికి ఒక పాఠశాలను ఎంపిక చేసి పాఠశాలలో వసతులు కల్పించాలని నిర్ణయించామన్నారు. పాఠశాలలో అత్యాధునిక వసతులతో ల్యాబరేటరీ, బాలికలకు టాయిలెట్స్, తాగునీటి వసతి, ఫర్నీచర్‌తో పాటు అవసరమైన వసతులను గుర్తించి, కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ సంస్థ ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల్లో సేవలు అందిస్తున్నామని మైనంపల్లి రోహిత్ అన్నారు. కాగా మైనంపల్లి రోహిత్ నర్సాపూర్ వచ్చిన సందర్భంగా ఆయనకు మండలంలోని నారాయణపూర్ సర్పంచ్ ఇస్రత్ ఫాతిమా, బీఆర్ఎస్ నాయకులు అబ్బుభాయ్, బాబా తదితరులు స్వాగతం పలికారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అగ్నిప్రమాద శాఖ అధికారులు

పెద్దశంకరంపేట(మెదక్): అగ్ని ప్రమాదాల నివారణపై శుక్రవారం పెద్దశంకరంపేట అగ్నిమాపక శాఖ అధికారులు స్థానిక డాన్ బాస్కో పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అగ్నిమాపక యంత్రం సహాయంతో మంటలార్పే విధానంపై విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఆవరణలో అగ్నిమాపక సాధనాన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఎస్ఎఫ్ఓ శ్రీశైలం సూచించారు. వేసవిలో అగ్నిప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని వీటిని నివారించడానికి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రాజేందర్, గోపాల్, రాజశేఖర్, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వడ్డీ రుణ పత్రాల పంపిణీ



వడ్డీ రుణాల పత్రాలను అందిస్తున్న సర్పంచ్ ప్రభావతి



వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేటలో..

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కోనాయపల్లి(పీటీ)లో శుక్రవారం గ్రామ సర్పంచ్ భాషబోయిన ప్రభావతి మహిళా సమైఖ్య సంఘాల వారికి రుణాలకు సంబంధించి వడ్డీ చెల్లింపు పత్రాలను అందజేశారు. గ్రామంలోని 26 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ. 5లక్షల 46 వేల పత్రాలను అందజేశారు. మహిళలు తీసుకున్న రుణాలను ప్రతీ నెల సక్రమంగా చెల్లించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, ఏపీఎం పెంటాగౌడ్, సీసీ విజయలక్ష్మి, కార్యదర్శి నవీన్‌కుమార్, వార్డు సభ్యురాలు జయమ్మ, గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, సంఘం కార్యదర్శి రాణి, కోశాధికారి శిరీష, సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీపీ స్వరూప మహిళాల సమైఖ్య సంఘాల వారికి రుణాలకు సంబంధించి వడ్డీ చెల్లింపు పత్రాలను అందజేశారు. గ్రామంలోని 68 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ. 68లక్షల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు తీసుకున్న రుణాలను ప్రతీ నెల సక్రమంగా చెల్లించుకోవాలన్నారు. మహిళాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, కెనారా బ్యాంక్ మేనేజర్ విఠల్‌రెడ్డి, ఏపీఎం శంకరయ్య, సీసీ రజిత, వీవోఏలు సంతోష, కవిత, రత్నాలు, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్ ద్వారా ప్రాణాలు రక్షించొచ్చు



వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట(మెదక్): గుండెపోటుతో ఇబ్బంది పడుతున్న వ్యక్తికి అత్యవసర సమయంలో సీపీఆర్ ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని చేగుంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపీ సమావేశ మదిరంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఎస్ఎస్ఎం, ఆశవర్కర్‌లకు సీపీఆర్ విధానంపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా డెమో ద్వారా వైద్య సిబ్బందికి సీపీఆర్ విధానం గురించి ఆయన మాట్లాడుతూ.. అనేక రకాల ఆరోగ్య పరమైన అత్యవసర పరిస్థితిల్లో పక్కన ఉన్నవారు మనిషి ప్రాణాలు కాపాడేందుకు సీపీఆర్ విధానం బాగా పనిచేస్తుందన్నారు. ప్రధానంగా గుండె సంబంధిత ఇబ్బందులతో కుప్పకూలుతున్న మనుషులను సీపీఆర్ విధానం ద్వారా రక్షించుకునే విధానంపై అవగాహన ఉంటే, మరి కొందరి ప్రాణాలను రక్షించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిసింధు, పీహెచ్‌సీ హెల్త్ ఆఫీసర్ యాదగిరిరావు, ఫార్మాసిస్ట్ రాజేశ్, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ముగిసిన ధనలక్ష్మి అమ్మవారి జాతర



పోతరాజు విన్యాసాలు



పూజలో ఎంపీపీ హరికృష్ణ తదితరులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన ధనలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం కనుల పండువగా శుక్రవారం ముగిసింది. ఏటా మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా చివరి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఓడిబియ్యం సమర్పించి, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం పోతరాజు గావు నిర్వహించడంతో పాటు బోనాలు, బండ్లు ఊరేగింపు నిర్వహించారు. ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ వీరమణి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌కుమార్ గుప్తా, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్ పలువురు ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఇసుగారి చిన్న నర్సయ్య, నిర్వాహకులు శ్రీనివాస్, భూమేష్, బిక్షపతి, వెంకటేష్, మల్లేష్, అరుణ్ ఉన్నారు.